విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 30 జూన్ 2025 | 8 పేజీలు

ఉపాధ్యాయులు కావలెను..

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో టీచర్ల కొరత
- నాగులవరం జడ్పీహెచ్ఎస్‌లో ప్రశ్నార్థకంగా 'పది' విద్యార్థులు
- 350మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేకపోవటంతో విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. కార్పొరేట్ పాఠశాలలకు పోటీపడుతూ ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని పాలకులు చెపుతున్నా వాస్తవ పరిస్థితి వేరుగా కనిపిస్తోంది. విద్యార్థులకు తగ్గట్టు ఉపాధ్యాయుల సంఖ్య ఉంటేనే తమ పిల్లలకు కనీస విద్యను అందించినట్లు అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు మించి ఉపాధ్యాయులు ఉన్నారని చెపుతున్నా, మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరు. వెలిగండ్ల మండలంలోని అత్యంత మారుమూల ప్రాంతమైన నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 350 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తూ ఉంటారు కానీ ప్రస్తుతం జూన్ నెల ముగుస్తున్నప్పటికీ అందులో నలుగురు ఉపాధ్యాయులు ఉండగా ఒకరు ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతూ సోమవారం పదవి విరమణ పొందారు. ఇక మిగిలిన ముగ్గురు ఇద్దరు ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ కాగా ఒకరు మాత్రం ఆర్ఎంసిఏ నుండి విధులు నిర్వహిస్తున్నారు. అంతమంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్య బోధన సాగిస్తారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష ఉన్నందున ఉపాధ్యాయులను ఆ పాఠశాలకు కేటాయించకపోయినట్లయితే పదవ తరగతి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వెంటనే ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు ఇక పోతే ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు బోధన కష్టతరమైనటువంటి

మిగతా 2లో ...

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల బకాయి వేతనాలు చెల్లించండి

- ఉద్యోగ భద్రతకై ప్రత్యక్ష పోరాటాలు
- ఎం.రమేష్ బాబు డిమాండ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు తెలిపారు. పట్టణంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల జిల్లా నిర్మాణ మహాసభ సీమోన్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ రాష్ట్ర నాయకులు సునీల్, నాగేశ్వర్రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు గతంలో 12 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఉద్యోగులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంనాయుడు చొరవ తీసుకొని పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని

మిగతా 2లో ...

వేమూరు రైల్వే స్టేషన్‌లో వసతులు కరువు
పట్టించుకోని రైల్వే అధికారులు
8లో..

లోగ్రేడ్ పొగాకు బేళ్లను కొనుగోలు చేయాలని

రైతుల ఆందోళన

- కనిగిరి పొగాకు కేంద్రంలో వేలం నిలిపివేసిన రైతులు
- పొగాకు బేళ్ళను ఎక్కువగా తిరస్కరిస్తున్నారని నిరసన

విశాలాంధ్ర-పీసీపల్లి : పొగాకు సాగు రైతులకు శాపంగా మారింది. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పొగాకును కొనుగోలు చేసేందుకు పొగాకు బోర్డు కంపెనీ అధికారులు నాణ్యత లోపాన్ని చూపుతూ వెనక్కి పంపుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రైతులకు తమ ఇష్టం వచ్చినట్లుగా ధరలో కోతలు విధిస్తూ అధికారులు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని నేటితో తొమ్మిదవ సారి వేలం నిర్వహణ కొనసాగుతున్నా నేటికీ లో గ్రేడ్ బేళ్లను కొనుగోలు చేయటంలేదని లో గ్రేడ్ పొగాకు బేళ్ళను కొనుగోలు చేయాలని కనిగిరి పొగాకు బోర్డు పరిధిలోని నేరేడుపల్లి మురుగమ్మి కమ్మవారిపల్లి పెదఅలవలపాడు గుదేవారిపాలెం పీసీపల్లి రేగడ వెంగలాపురం పెదవరిమడుగు

మిగతా 2లో ...

ఉపాధ్యాయ సమస్యలపై

నిరంతర పోరాటం

- ఘనంగా ఎస్టీయూ 20వ వార్షికోత్సవం
- మాజీ ఎమ్మెల్సీ కె.నరసింహా రెడ్డి
- పీఈటీ ఎన్.రమణారావు పదవీ విరమణ ఉత్సవం
- భారీగా హాజరైన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎస్టీయూ చీరాల శాఖ 20వ వార్షికోత్సవ వేడుకలు చీరాలలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ, ఏఐఎస్‌టీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహా రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ చీరాల అంటే వస్త్ర పరిశ్రమ, చీరాల పేరాల ఉద్యమం గుర్తుకు వస్తాయని అదే విధంగా ఇప్పుడు ఎస్టీయూ ఆ స్థానాన్ని తీసుకున్నదన్నారు. విద్య ద్వారా గుర్తింపు వస్తుందని, అందుకు బాల్యంలో తనను హేళనగా చూసిన దివ్యాంగురాలు హీరా సింగ్ ఐఏఎస్ అధికారిగా ఉద్యోగం సాధించడాన్ని ఉదహరించారు. ఉపాధ్యాయ, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఎస్టీయూ కృషి చేస్తున్నదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూది నిరంతర పోరాటమన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సౌకర్యాల కోసం ఉద్యమించి వారికి సాధించి పెట్టిందన్నారు. పిఎఫ్, ఇంక్రిమెంట్లు ఎస్టియు పోరాట ఫలితంగా లభించాయన్నారు. శాసన మండలి సభ్యునిగా అప్పటి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో మాట్లాడి ఉపాధ్యాయులకు అనేక ప్రయోజనాలు సాధించినట్లు గుర్తు చేశారు. వ్యక్తిగా కాకుండా సమిష్టిగా ఉండి సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు. స్పెషల్ టీచర్ల పదవీ విరమణ సమయంలో పదకొండు ఇంక్రిమెంట్లు బేసిక్‌లో కలిపి ఇచ్చేలా ఎస్టీయూ కృషి చేసిందన్నారు. పీఈటి ఎన్.రమణారావు చీరాల శాఖకు అధ్యక్షునిగా ఉంటూ ఎస్టీయూ బలోపేతానికి కృషి చేశారన్నారు. పదవీ విరమణ అనంతరం సేవలు కొనసాగించాలని సూచించారు. బాపట్ల జిల్లా డీఈఓఎస్ పురుషోత్తం మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నంతకాలం విద్యా శాఖ, ఉపాధ్యాయులు ఉంటారన్నారు. గత సంవత్సరం కన్నా 9000 ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పదవీ విరమణ చేసిన రమణారావు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సభకు అధ్యక్షునిగా, ఎస్టీయూ చీరాల శాఖ అధ్యక్షునిగా, పదవీ విరమణ చేస్తున్న ఉపాధ్యాయునిగా సభలో మూడు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనకు అభినందనలు తెలిపారు. సభలో ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.రమణారావు

మిగతా 2లో ...

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలు నియోజకవర్గంలోని ఒంగోలు నగరం నందు గల కొన్ని పోలింగ్ బూతులు లను ఒంగోలు ఆర్ డి ఓ లక్ష్మి ప్రసన్న పొలిటికల్ పార్టీల సభ్యులతో కలిసి,ముఖ్యంగా నగరంలోని 1200 వందల ఓట్ల కంటే ఎక్కువ గా ఓట్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల ను సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల ప్రస్తుతం ఉన్న పరిస్థితి, సౌకర్యాలను పరిశీలన చెయ్యటం జరిగింది. ప్రతి పోలింగ్ స్టేషన్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు, మౌలికవసుతులు చూడటం జరిగింది. నగరంలోని గొడుగు పాలెం నందుగల ప్రాథమిక పాఠశాల లోని 146,147,148, పోలింగ్ బూతులు,37 డివిజన్ నందు గల వివేకానంద విద్యా విహార్ నందు గల 80,81,86,87,పోలింగ్ బూతులు, మంగమూరు రోడ్డు లోని శివప్రసాద్ కాలనీ సచివాలయం నందు గల 82,83 బూతులు, ఓ పి ఎస్ స్కూల్ నందు గల పోలింగ్ బూతులు,,91,92,రాజీవనగర్ లోని జూబ్లీ యంట్స్కూల్ నందు గల 87,88 బూతులు,సెంట్ జెవిన్ స్కూల్ నందు గల 71,72,73,74,75,76,77,78,79, మరియు జిల్లా గ్రంధాలయం నందు గల పోలింగ్ బూత్ 156, శ్రీనివాస సినిమా హాల్ దగ్గర గల డాన్ బస్కో 101 పోలింగ్ బూత్, హౌసింగ్ బోర్డు నందు గల కేంద్రియ విద్యాలయం నందు గల 162 పోలింగ్ బూతులను, సత్యనారాయణ పురం నందు గల 61 పోలింగ్ స్టేషన్‌ను ఆదివారం పరిశీలన చేశారు. ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న , ఒంగోలు ఎం ఆర్ ఓ మధుసూదన్ గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల సభ్యులు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైసీపీ ఎలక్షన్ రిప్రజెంటేటివ్, కాంగ్రెస్ పార్టీ ఎస్ కే రసూల్, బీజేపీ పార్టీ గుర్రం సత్యనారాయణ, ఒంగోలు ఎలక్షన్ డిటి సలోని, సాయి, బిఎల్ఓలు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మె ప్రచార సామాగ్రి ఆవిష్కరణ

విశాలాంధ్ర-దొనకొండ: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజా వ్యతిరేఖ విధానాలపై జూలై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన ప్రచార సామాగ్రిని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక యుటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 11 ఏళ్ళల్లో దేశంలో అసమానతలు పెరిగాయని, కార్పోరేట్ సంపద పెరిగి, కార్మికులు అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. దీనికి తోడు నేడు పని గంటలు పెంచటంపై దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసన తెలుపుతున్నారన్నారు. ఈ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టేందుకు సమ్మెలో అన్ని రకాల కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్, కర్నా హనుమయ్య తదితరులున్నారు.

బకాయి వేతనాలు చెల్లించండి

(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తులో వీరిని ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించేందుకు ఉద్యమాలను ఉదృతం చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరంలో కష్టపడి పనిచేసిన వేతనాలు విడుదల చేయకపోవడంతో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో పిఎఫ్ ఈఎస్ఐ లేకుండా వేతనాలు తీసుకుంటున్న ఉద్యోగులు వీరేనని,హెచ్ఆర్ పాలసీ లేని పరిస్థితి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయాని ప్రోత్సహిస్తున్న వీరికి ఇబ్బందులు తప్పడం లేదని కనీస సౌకర్యాలు అందడం లేదన్నారు. పనిచేసే చోట ప్రమాదంలో గురైతే హెల్త్‌కార్డు లేని పరిస్థితి ఉందన్నారు. భవిష్యత్తులో వీరి సమస్యల పరిష్కారం ఆందోళన బాట పడుతున్నామని తక్షణమే 12 నెలల వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఏపి ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు తెలిపారు. జిల్లా సలహాదారులుగా శ్యామ్యూల్, శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షులు రహేల్ రావ్, అధ్యక్షులుగా సిమన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా సుధారాణి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు కోశాధికారిగా భారతి ఆఫీస్ బేరర్స్‌గా సంధ్యారాణి, వెంకట రెడ్డి, నాగేశ్వరామ్మ, విజయ్ కుమార్, శిరీష, సౌజన్య 15 మంది కమిటీ సభ్యులు ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రపంచ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేసి కార్పోరేట్‌లకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం వాటిల్లితుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పుగుండూరులో రజక కళ్యాణ మండపంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల మండలస్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాదించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యఅన్నారు. జులై 9 వ తేదిన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు నలతోటి రామారావు, జి బసవపున్నయ్య, చిరంజీవి, కౌలు రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి.శ్రీకాంత్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాసరావును కలిసిన నేతలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు :

సంతనూతపాడు మండల టీడీపీ నేతలు ఆదివారం మంగళగిరి టీడీపీ కార్యాలయం నందు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్ బాబు, టీడీపీ రాష్ట్ర మహిళా నాయకులు ఆరికట్ల సుమతి, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు నార్ని మాధవి లత, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, సంతనూతలపాడు, గుమ్మలంపాడు గ్రామాల టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, బొడ్డపాటి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల అవినాష్, నాదెండ్ల ఆంజనేయులు, పఠాన్ మునీర్, పాటిబండ్ల రాము, నల్లూరి గోపి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కలిసిన వారిలో ఉన్నారు.

రైతుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

గ్రామాలకు చెందిన రైతులు 644 పొగాకుబేళ్లను అమ్మకానికి తీసుకువచ్చారు. వాటిలోలో గ్రేడ్ పొగాకు బేళ్ళను కొనుగోలు చేయాలని రైతులు నిలదీస్తే నాణ్యతలోపం ఉంది ఇస్తే తక్కువ ధరకు ఇవ్వండి లేదంటే మీచావు మీరు చావండి అంటూ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని శనివారం కనిగిరి పొగాకు బోర్డులో వేలం ప్రక్రియను కొనసాగించకుండా రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కంపెనీ నిర్వాహకులు నాణ్యత పేరుతో తమకు తీరని అన్యాయం చేస్తున్నారని వాపోయారు. తమకు ధరలో కోతలు విధిస్తున్నారనిలో గ్రేడ్ బేళ్లను కొనుగోలు చేయకుండా ఎక్కువ శాతం వెనక్కిపంపుతున్నారని వాటిని తిరిగి ఇళ్లకు తీసుకెళ్ళి మరలా బోర్డుకు తీసుకురావటం వల్ల అదనపు భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదాది పొగాకు రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లో గ్రేడ్ పొగాకు బేళ్ళను కంపెనీ అధికారులు కొనుగోలు చేయకపోతే తమ వద్ద ఉన్న బేళ్లను ఎవరు కొంటారని రైతులు అధికారులపై మండిపడ్డారు. విషయంపై విశాలాంధ్ర విలేకరి వేలం నిర్వహణ అధికారిని వివరణ కోరగా కొనుగోలు ప్రక్రియ తక్కువగా ఉందని అయినప్పటికీ రైతుల విన్నపంతో ఉన్నతాధికారులతో కంపెనీ అధికారులతో చర్చించామని సోమవారం వేలం యధావిధంగా కొనసాగించి సాధ్యమైనంత వరకు లో గ్రేడ్ బేళ్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తామని తాము మాత్రం నాణ్యతను బట్టి పొగాకు బేళ్లను కొనుగోలు చేస్తున్నామని రైతుల పట్ల ఎలాంటి పక్షపాతం చేపడం లేదని వేలం నిర్వహణ అధికారి విశాలాంధ్రకు తెలియజేశారు.

ఉపాధ్యాయులు కావలెను

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ తో పాటు క్లాసుల నిర్వహణ కూడా భారంగా మారింది. ప్రభుత్వంపై మరి మోడల్ స్కూల్ పేరుతో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడంతో కొరత ఏర్పడింది. తద్వారా ఉన్నత పాఠశాల విద్యార్థులు భవితవ్యం ప్రశ్నార్ధకం ఇదేవిధంగా కొన సాగినట్లయితే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చేరే ప్రమాదం ఉన్నది తల్లిదండ్రులు వారి పిల్లలకు చదువు చెప్పించేందుకు నేడు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నందున పేద విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల చదువు భారం కానున్నది ప్రభుత్వ ఉన్నతాధి కారులు త్వరగా చర్యలు తీసుకొని నాగులవరం ఉన్నత పాఠశాలకు సరిపడ ఉపాధ్యాయులను కేటాయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ముగ్గురు ఉపాధ్యాయులతో బోధన సాధ్యమా

350 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులతో బోధన ఎలా సాధ్యమవుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

విద్యార్థుల క్రమశిక్షణ సాధ్యమేనా

పాఠశాలలో అత్యధిక మంది విద్యార్థులు ఉండటంతో ముగ్గురు ఉపాధ్యాయులతో క్రమశిక్షణ తరగతుల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. క్లాసులు సరిగా జరిగిన తగినంతమంది ఉపాధ్యాయులు లేక క్లాసుల నిర్వహణ జరిగేన అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మా పిల్లల భవితవ్యం ఏమిటని ప్రభుత్వ అధికారులు చొరవ చూపి వెంటనే ఉపాధ్యాయుని కేటాయించాలని కోరుతున్నారు. ఎంఈఓ దాసు ప్రసాద్: ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎంఈఓ -2 రామి రెడ్డి: ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

నిరంతర పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ తాను ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చానని చదువుకోవడానికి ఇబ్బందులు పడుతూ చదువు పూర్తి చేసి ఉద్యోగంలో చేరానన్నారు.భార్య పద్మావతి, కుటుంబ సభ్యుల సహకారంతో ఉద్యోగంలో రాణించానన్నారు. ఎస్టీయూ చీరాల శాఖకు అధ్యక్షునిగా చేస్తూ ఆరుగురు సభ్యులతో ప్రారంభించిన శాఖ నేడు 120మందిపైగా సభ్యులతో బలమైన శాఖగా ఉన్నదన్నారు. ఉపాధ్యాయుడిగా ఉంటే కేవలం ఆ స్కూలుకు మాత్రమే తెలుస్తానని కానీ ఎస్టీయూ వలన అందరిలో గుర్తింపు కలిగిందన్నారు. పదవీ విరమణ ఒక సంఖ్య మాత్రమేనని ఇంతమంది ఆశీర్వాదం లభించడం తన అదృష్టమని భావోద్వేగానికి గురయ్యారు. పదవీ విరమణ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రమణారావు దంపతులను ఘనంగా సత్కరించారు. మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, అభిమానులు వారిని సత్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రఘునాథ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, ఉపాధ్యాయవాణి ప్రతినిధి గాజుల నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్‌నాథ్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య, చీరాల పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు ఎం.సత్యనారాయణ, ఏ.సురత్నం, వి.ప్రభాకర్ రావు, ఏఐటియుసీ బాపట్ల జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్, అచ్యుతుని బాబూరావు,చిరమల ప్రకాష్‌బాబు, చుండూరు వాసు, తాడివలస దేవరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, రమణారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్, చంద్రమౌళి నగర్ కాపురస్తుడు లేటు ఉడతా నీళా శేషశయన గారి కుమారుడు వీరాంజనేయులు అను నేను 20.06.2025వ తేదీన బాపట్ల బస్టాండ్ వద్ద జిరాక్స్ తీయించుకొని రిజిస్ట్రారు వారి ఆఫీసు వద్దకు పోవుచుండగా నా తండ్రి గారి పేరుతో రిజిస్ట్రరు కాబడిన ద.నెం. 843/1973రు గల దస్తావేజు రీత్యా ఆయనకు సంక్రమించిన ఆస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజు పోయినది, ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైన పై దస్తావేజు దొరికినచో పైతెలిపిన అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

షేర్ సర్టిఫికేట్స్ పోయినవి

గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్, ఎస్.వి.ఎన్. కాలనీ, శ్రీ నిలయం అపార్టుమెంట్సు, డోరు నెం. బి23, ప్లాట్ నెం.2ఎ, కాపురస్తుడు బండి వెంకటేశ్వర్లు గారి కుమారుడు బండి వీరాంజనేయులు అను నేను ది.30-05-2025వ తేదీన బాపట్లలోని పాత బస్టాండు సెంటరు వద్ద జిరాక్సుకొరకు వెళ్లగా Share Certificates of TOURISM FINANCE CORPORATION OF INDIA LIMITED Folio No.0104832, Certificate No.0163496, Distinctive No(s) From 066348201 to 066348330-100 shares which belongs Veeranjaneyulu Bandi and Hema Lakshmi Bandi సర్టిఫికెట్స్ గల కవరు జారీ పోయినది అప్పటి నుండి ఈ రోజు వరకు వెదుకగా దొరకలేదు. కావున ఎవరికైన పై తెలిపిన సర్టిఫికేట్స్ దొరికినచో పైతెలిపిన అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

పోలీస్ సిబ్బంది కొరతతో అభద్రతాభావం

విశాలాంధ్ర-కారంపూడి: సమస్యా త్మక గ్రామాలు ఉన్న మండలం కారంపూడి. ఇటువంటి మండలంలో పోలీస్ సిబ్బంది కొరత వలన ప్రజలలో అభద్రత భావం కలుగుతుంది. చరిత్రపరంగా ఫ్యాక్షన్, భూతగాదాలు, సామాజిక అసమానతలు వంటి సమస్యలతో గుర్తించిన ప్రాంతం ఇది. ఇటువంటి మండలానికి సిబ్బందిని కేటాయించడంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఉదాసీనత వ్యవహరిస్తున్నారు. సాధారణంగా ప్రతి పోలీస్‌స్టేషన్‌కు ఏఎస్ఐలు-3, హెడ్‌కానిస్టేబుల్స్ 6గురు, కానిస్టేబుల్స్ 18 మంది మొత్తంగా 27 మంది ఉండవలసి ఉండగా కారంపూడి పోలీస్ స్టేషన్‌లో 11 మంది మాత్రమే విధులు నిర్వహిస్తు న్నారు. సిబ్బంది తక్కువగా ఉండటం వలన రాత్రిపూట పెట్రో లింగ్ పూర్తిగా గాడి తప్పుతుంది. దీనివలన దొంగతనాలు, ఫ్యాక్షన్ ఘర్షణలు, మద్యం లావాదేవిలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. గ్రామాలలో ఘర్షణ వాతావరణం తలెత్తినప్పుడు పోలీసులు తక్షణమే రాకపోతే ప్రజలలో పోలీసులపై విశ్వాసం తగ్గిపోతుంది. దీనివలన ఆత్మరక్షణ పేరుతో బాధితులే స్వయంగా చర్యలకు దిగే పరిస్థితికి దారితీస్తుంది. సిబ్బంది లేకపోవడం వలన మహిళల రక్షణ బలహీనమవుతుంది. గ్రామాలలో పాఠశాలకు వెళ్లే బాలికలపై వేధింపులు, రాత్రిపూట భద్రతా లోపాలు పెరిగే అవకాశం ఉంది. సిబ్బంది కొరత వలన ట్రాఫిక్ నియంత్రణ కోల్పోతుంది. విధులలో ఉన్న సిబ్బందికి అధిక పనిభారం పెరిగి శారీరకంగా, మానసికంగా క్షీణించే అవకాశం ఉంది. విధులలో తీసుకునే నిర్ణయాలలో లోపాలు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రజల జీవితం సాఫీగా సాగాలంటే రక్షణ వ్యవస్థను బలపరచడం అత్యవసరం. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందిని కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

వరదకు ముగింపు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని మోపర్రు, వింజరం పాడు గ్రామాలు పైనుంచి వచ్చే వర్షపు నీరు వరద రూపంలో వన్నెరు, బుడమేరు లోకి ప్రవేశించి బుడమేరు వన్నేరు గట్టులు తెగి పంట పొలాలలోకి, నివాసఇళ్లల్లోకి ప్రవేశించి ప్రతి ఏటా వరద ఉధృతకి నష్టపోవటం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే జిల్లా కలెక్టర్ బాలాజీ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లిన విషయం, కలెక్టర్, ఎమ్మెల్యే ఆ గ్రామాన్ని సందర్శించి పరిశీలించిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై మోపర్రు గ్రామాన్ని దత్తత తీసుకుని ప్రగతి పథంలో నడిపించిన హైదరాబాదులో నివాసం ఉంటున్న ఆ గ్రామ ప్రముఖులు, అడ్వకేట్, సీతంరాజు రామారావు (రాము) తన సొంత నిధులు హెచ్చించి, గ్రామస్తులు, చేపలచెరువుల యజమానులు, ఎన్నారైల సహకారంతో భవిష్యత్తులో వరద ముంపుకు ముగింపు పలికేందుకు ఆదివారం పనులు ప్రారంభించినట్లు సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ వైస్ చైర్మన్ ఉజ్జినేని చంద్రశేఖర రావు (బుజ్జి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ రవి, దోసపాడు నీటి సంఘం అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు (స్వామి), గ్రామ సర్పంచ్ జూపల్లి కమల కుమారి, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పార్లమెంటు నియోజకవర్గ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, కలపాల కిషోర్, ఉజ్జినేని అనిల్ కుమార్, జూపల్లి వెంకటరావు, బోయిన సాంబశివరావు, జూపల్లి శేఖర్ బాబు, కొమ్మ నారాయణస్వామి, కాంట్రాక్టర్ విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలు పిల్లర్లకే పరిమితమా....!

విశాలాంధ్ర-పమిడిముక్కల: గత వైసిపి హయాంలో హనుమంతపురం గ్రామంలో రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ నిర్మించుటకు అట్టహాసంగా హడావిడిగా భవననిర్మాణాలకు పిల్లర్లు వేసి అసంపూర్తిగా వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతో ఆ ప్రాంతమంతా పిచ్చిమొక్కలు తో చిట్టడవి లా తయారైంది.రెండు అడుగుల మేర కాంక్రీటు పిల్లర్లు వేసి వదిలేయంటతో ఇనుప చువ్వలు ఎండకు ఎండి వానకు తడిసి తుప్పు పట్టి పాడైపోతున్నాయి. నిధులు కొరత కారణంగా రెండు భవనాలు నిర్మాణపు పనులు నిలిచిపోయాయని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం రైతు సేవా కేంద్రం తాత్కాలికంగా కమ్యూనిటీ హాలు లో కోనసాగిస్తున్నారు.వెల్నెస్ సెంటర్ అడ్రస్సేలేదు.ఆ ప్రాంతం లో బహిర్భూమికి వెళ్ళటంతో ముక్కుమూసుకుని వెళ్ళవలసి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.అధికారులు స్పందించి భవనాలు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సాగుకు సాగేదెలా..సారూ...?

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో కొన్ని వందల ఎకరాల రైతులకు ప్రధానంగా ఉపయోగించే రహదారి పంచాయతీ పాలకులు, అధికారుల కారణంగా అధ్వాన్న స్థితికి చేరుకుంది. సమస్య పరిష్కారం కోసం ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదని సాగుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విస్సన్నపేట రాణి కల్యాణమండపం నుంచి పెద్దఎత్తున రైతులు వ్యవసాయ భూములకు వెళ్లేందుకు గతం నుంచి మల్లప్పకుంట రహదారిని వినియోగించుకుంటున్నారు. ఇదే మార్గంలో వ్యవసాయ భూముల మధ్యలో ఉన్న రెవిన్యూ పోరంబోకు స్థలంలో ప్రభుత్వం డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసింది. విస్సన్నపేట పంచాయతీలో పదుల సంఖ్యలో చెత్తతో కూడిన ట్రాక్టర్లు, వాహనాలు ప్రతిరోజూ ఈ మార్గంలో డంపింగ్‌యార్డుకు చెత్తను తరలిస్తున్నాయి. వాహనాల రాకపోకల కారణంగా రహదారి అధ్వాన్నంగా, మోకాలి లోతు బురదమయం కావటంతో అన్నదాతలు తమ పంట భూములకు వెళ్లేందుకు ఆస్కారం లేకుండా పోయింది. ఇటు రైతులు, అటు పంచాయతీ ఉమ్మడిగా వినియోగించుకుంటున్న రహదారిని రాకపోకలకు అనువుగా మార్చాలని పలుమార్లు అధికారులను వేడుకున్నా, ఫలితం దక్కటంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పొలంలోకి కాలిబాటన చేరుకునేందుకు సైతం ఆస్కారం లేని దుస్థితి కలగటంతో తాము తాజాగా అధికారులను కలసి, సమస్య విన్నవించుకునే ప్రయత్నం చేయగా, దురుసు సమాధానాలు ఎదురైనట్లు పలువురు రైతులు వాపోతూ, సమస్య పరిష్కారానికై వేడుకుంటున్నారు.

మొవ్వ మండలంలో 8,462 పింఛన్ల పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-కూచిపూడి : జులై 1వ తేదీప మొవ్వమండలంలో 8,462 పెన్షన్లు పంపిణీకి రూ.3,63,39,500ను ప్రభుత్వం కేటాయించినట్లు ఎంపీడీవో డి.సుభాషిణి పేర్కొన్నారు. ఈ పెన్షన్ల సొమ్మును సోమవారం ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ఆయా బ్యాంకు నుంచి డ్రా చేసి పంపిణీ సిబ్బందికి అందజేస్తారు.

వారాహి దేవి వేడుకలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: కూడేరులో కావూరి వారి ఇలవేల్పు శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారు "వారాహి దేవి" కి నవరాత్రులు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం పలు గ్రామల మహిళలు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అలీనఖీపాలెంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పమిడిముక్కల: అలీనఖిపాలెంలో గధీర్ సోసైటీ ఆధ్వర్యంలో పామర్రు కి చెందిన ఎస్ 2 వైద్యశాల వైద్యులు డాక్టర్ శివయ్య సింగం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 120 మందికి బి.పి. షుగర్, ఇ.సి.జి. ఇతర పరిక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణి, అంజాద్ అలి షిఫాయత్ అలి హుస్సేన్ అలి పాల్గొన్నారు.

యోగ ప్రతి ఒక్కరి జీవనశైలిగా మార్చుకోవాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : యోగ ప్రతి ఒక్కరి జీవితంలో జీవనశలిగా మార్చుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్డులో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు చేయటం జీవనశైలిగా మారి ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితంతో జీవించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యం పట్ల బాధ్యత వహించాలని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితం ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన డిప్లమో ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో మూడు రోజులుగా కూచిపూడి నాట్యంలో జరుగుతున్న సర్టిఫికెట్, డిప్లమోకోర్సులప్రాక్టికల్ పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. డిప్లమోకోర్స్ పరీక్షలకు 21 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరైనారు. పరీక్షలకు అధికారిగా సుధీర్‌రావు (వరంగల్) వ్యవహరించగా ఈ పరీక్షలకు చీఫ్ సూపరెండెంట్ గా కొనసాగుతున్న కళాపీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ నట్టువాంగం నిర్వహించారు. టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరినాథ శాస్త్రి మృదంగంపై ఈ పరీక్షలకు సహకరించారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నగరంలోని మూడు జోనల్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిరంతరం విద్యుత్ సాధ్యమే

విశాలాంధ్ర-గన్నవరం : బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామంలోని హనుమాన్ జంక్షన్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌లో నిరంతర విద్యుత్ సరఫరాలో భాగంగా రూ. 3.5 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా విద్యుత్ లైన్ల ఆధునీకరణ మరియు నిరంతర 3-ఫేస్ విద్యుత్ లైన్ల నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు, యార్లగడ్డ వెంకట్రావు చేతులు మీదుగా శంకుస్థాపన చేసి ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు, అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితుడి హోటల్ కూల్చివేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల మోటు గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడి హోటల్‌ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి సమయంలో కూల్చివేశారు. చంద్రశేఖర్ అనే వ్యక్తి బాలికపై అత్యాచారం చేయడంతో ఇప్పటికే పోలీసులు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు. అత్యాచారానికి సహకరించిన మరో ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు చేశారు. బాధితులను నిందితుడు తనకు గత ప్రభుత్వానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి అండదండలు ఉన్నాయని బెదిరించినట్లుగా బాధితులు వాపోతున్నారు. బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడి హోటల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ పొందిన బినిడి వెంకట్రావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామచర్ల పూర్ణచంద్రరావు, మండలంలో నాయకులు వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ వెంకట్రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంతో సేవ చేశాడని అతడు గ్రామంలోని పెద్దలతో కలిసి పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దివి లింగం నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, దాసరి కృష్ణారావు, మన్నెం మల్లికార్జున, పిడికిటి వెంకట్రావు, పల్లపోతు వెంకట్రావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 2 రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రెడ్డిచెర్ల, బ్రాహ్మణపల్లి పంచాయతీలలో సోమవారం నుంచి జూలై 1వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ప్రజలు ఇది గమనించాలని ఏఈ అన్నారు.

విలేకరి సుబ్బారెడ్డికి పితృవియోగం

సంతాపం తెలిపిన కృష్ణ కిషోర్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బాదినేనిపల్లె గ్రామంలో ఆంధ్రజ్యోతి విలేకరి ముత్తుముల వెంకట సుబ్బారెడ్డి తండ్రి గారైన ముత్తుముల వెంకట రెడ్డి (72) మరణించగా వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, బద్రి నాగేశ్వర రెడ్డి, ముత్తుముల యల్లారెడ్డి మరియు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.

పోలీసు శాఖలో కృత్రిమ మేధా

విశాలాంధ్ర-గుంటూరు : కృత్రిమ మేధాను వినియోగించుకొని ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించాలన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా దేశంలోనే తొలిసారి రాష్ట్ర పోలీస్ శాఖ ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాకథాన్ 2025ను విజయవంతంగా నిర్వహించిందని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. గుంటూరు రూరల్ చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జెసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాకథాన్ 2025 ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూన్ 27 నుంచి 29 వరకు నాలెడ్జ్ పార్టనర్ 4 సైట్ ఏఐ కంపెనీ, ఆర్వీఆర్ అండ్ జెసీ ఇంజనీరింగ్ కళాశాల హోస్టింగ్‌తో ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాకథాన్ 2025 నిర్వహించటం జరిగిందన్నారు. హ్యాకథాన్‌కు 160 మంది ధరఖాస్తు చేసుకోగా వాటిలో జనరేటివ్ ఏఐ, ఎజెంటిక్ ఏఐ 60 కంపెనీలను, ఏఐ నిపుణులను ఎంపిక చేసుకొని కృత్రిమ మేధ సహాయంతో నేరాలు నియంత్రణ, పర్యవేక్షణ, దర్యాప్తులోని సవాళ్ళకు ఉత్తమమైన పరిష్కారాలను ఆవిష్కరించటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 30 మందికిపైగా సీనియర్ ఐపీఎస్ అధికారులు, యువ ఐపీఎస్‌లు నేరాల నియంత్రణ, దర్యాప్తులో ఉన్న అనేక సమస్యల పరిష్కారాలకు ఏఐ నిపుణుల సహాయంతో కృత్రిమ మేధాను వినియోగించుకునే ప్రక్రియపై నిర్వహించిన కసరత్తు ఫలవంతమైందన్నారు. వీటిని రానున్న ఆరు నెలల్లో పోలీస్ శాఖలో అమలుపరిచి నేరాలను పటిష్టంగా నియంత్రించటంతో పాటు, ప్రజలకు పోలీస్ సేవలను మెరుగ్గా అందించటం జరుగుతుందన్నారు. భవిష్యత్తులోను పోలీస్ శాఖ కృత్రిమ మేధాను మరింతగా వినియోగించుకొనేలా ప్రణాళికలు రూపొందిస్తుందని, ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ శాఖలలో కృత్రిమ మేధాను వినియోగించటాన్ని పోత్సహిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. కృత్రిమ మేధాను పోలీస్ శాఖలో అమలు చేయటం ద్వారా నేరాలు జరగటానికి అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి బందోబస్తు ఏర్పాటు చేసి నేరాలు నియంత్రించటం పాటు మోసాలకు, నేరాలకు పాల్పడే వారిని, సైబర్ నేరగాళ్ళను పోలీసులు ఆటోమోటిగ్గా ట్రాక్ చేసే వీలు కలుగుతుందన్నారు. నేరాలకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. 4 సైట్ ఏఐ సీఈఓ సూర్య కొత్త మాట్లాడుతూ కృత్రిమ మేధాను వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర పోలీస్ శాఖ ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాకథాన్ 2025 నిర్వహించటం ప్రపంచంలోనే తొలిసారి అన్నారు. ప్రభుత్వ శాఖలలో కృత్రిమ మేధాను అమలు చేయటం వలన తక్కువ శ్రమతో 24 గంటలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో జనరేటివ్ ఏఐ, ఎజెంటిక్ ఏఐలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కృత్రిమ మేధాలో నైపుణ్యాలు పెంపొందించుకోవటానికి ఆసక్తి ఉన్న ఇంజనీరింగ్ విధ్యార్ధులు 4 సైట్ ఏఐ సంస్థను సంప్రదిస్తే పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. హ్యాకథాన్‌లో ఎనిమిది విభాగాల్లో నిర్వహించిన పోటీలలో విజేతలకు రూ.75 వేలు, రన్నర్లకు రూ.50 వేలు చొప్పున మొత్తం రూ.10 లక్షల విలువ కలిగిన నగదు బహుమతులను రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా అందించారు. సమావేశంలో ఐజీపీలు సీహెచ్ శ్రీకాంత్, బి.రాజకుమారి, ఆర్వీఆర్ అండ్ జెసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనుమానస్పద వ్యక్తుల సమాచారం ఇవ్వండి

- సీఐ డి.హసన్

విశాలాంధ్ర-దొనకొండ: అనుమానస్పద వ్యక్తులు తారస పడితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలంటూ త్రిపురాంతకం సీఐ డి.హసన్ తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఆయన ఆటో డ్రైవర్లకు పలు సూచన, సలహాలందించారు. డ్రైవర్ ఖాకీ చొక్కా ధరించి తప్పక లైసెన్స్‌తో పాటు సంబంధిత పత్రాలను ఆటోలో ఉంచాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. అనుమానస్పద వ్యక్తులపై సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రైల్వే పోలీసులతో కలిసి స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట ఎస్ఐ టి.త్యాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

విశాలాంధ్ర- దాచేపల్లి : నారాయణ పురంలోని విభిన్న ప్రతిభావం తుల పాఠశా లలో చదువుతున్న విద్యార్థులకు ఆదివారం ఎయిర్ టెల్ బుజ్జి అన్నదానం చేశారు. అమరా అప్పారావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు.

కేసానపల్లిలో వైసీపీ నేతల పర్యటన

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని కేసానపల్లిలో ఆదివారం జరిగిన ఓ వివాహ వేడుకలకు వైసీపీ నేతలు హాజరయ్యారు. వారిలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమాం ఉన్నారు.

గుండె పోటుతో వీఆర్వో మృతి

విశాలాంధ్ర-దుర్గి: గ్రామా నికి చెందిన అందుగుల రాజారావు (62) మాచర్ల అర్బన్ నెహ్రూనగర్ 3వార్డు వీఆర్వోగా విధు లు నిర్వహిస్తున్నారు. ఆయన ఆదివారం స్వగ్రా మం దుర్గిలో గుండె పోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఆయనకు భార్య సాలమ్మ, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు.

కామేపల్లి కాల్వ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : ఆకురాజుపల్లి మేజర్ పరిధిలోని కామేపల్లి సాగునీటి సంఘం-37 మైనర్ కాలువల ఆధునీకరణ పనులు ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో డీసీ 05 చైర్మన్ పిడుగురాళ్ల మండల తెదేపా కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు , ఇఇ రమేష్, డిఇ ఆదినారాయణ, కామేపల్లి ప్రెసిడెంట్ రొండి శివయ్య, టీసీ బడిగుంచాల చౌడయ్య, గోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ కొరముట్ల ఆంజనేయులు మరియు గ్రామ తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కామేపల్లి మైనర్ కాల్వ అదునీకరణ పనులు సకాలంలో పూర్తి చేసి రాబోయే వ్యవసాయ సీజన్లో రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తామని సాగునీటి సంఘ నాయకులు తెలిపారు.

నేటి నిరసన కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడు, కాకుమాను మండల కేంద్రాల్లో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సోమవారం ఉదయం 10 గంటలకు పెదనందిపాడు పాతబస్టాండ్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి రైతులు తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు ఆదివారం గ్రామాలలో పర్యటించి రైతులకు విజ్ఞప్తిచేశారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, పొఫూరి సుధీర్, శాఖమూరి రంగనాయకులు, మదమంచి అప్పారావు తదితరులు ఉన్నారు.

మామిడి తోటలో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలోని రేపూడి గ్రామ సమీపన ఒక రైతుకు చెందిన మామిడి తోటలో కుళ్ళిపోయి గుర్తు పట్టడానికి వీలులేని స్థితిలో ఒక మృతదేహం లభ్యమైంది. ఏ కొండూరు ఎస్ఐ టీ.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రేపూడి గ్రామ సమీపాన ఒక మామిడి తోటలో కుళ్ళిపోయిన మృతదేహం వాసన వస్తుండటంతో స్థానికులు గుర్తించి ఆ విషయాన్ని తమకు తెలియజేసినట్లు చెప్పారు. మృతదేహాన్ని రెడ్డిగూడెం మండలం పాత మద్దుల పర్వ గ్రామానికి చెందిన కోట రాము (46)గా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోట రాము గత మూడు రోజులుగా కనిపించడం లేదని రాము కోసం తాము వెతుకుతున్నట్లు చెప్పినట్లు ఎస్ఐ చెప్పారు. మృతదేహానికి శవపంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ కృష్ణ తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతుం దని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో,తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలు అర్జీలను ఇవ్వవచ్చునని తెలియజేశారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని తెలిపారు. అలాగే వారి అర్జీలు నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసుకోవడానికి 1100 నేరుగా కాల్ చేయవచ్చునన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి గ్రామంలో డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి కాంప్లెక్స్‌లో యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ బెల్లంకొండ శ్రీకాంత్, డాక్టర్ బెల్లంకొండ మాధవి, డాక్టర్ టి.పవన్ కుమార్‌లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాపట్ల యజ్ఞ హాస్పిటల్ వైద్యులు 250 మందికి బిపి, షుగర్, ఈసిజి, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు .ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, సిఈఓ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, మద్దిబోయిన బుల్లియ్య, యజ్ఞ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా దృక్పథం ఉండాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని రాష్ట్ర గిరిజన ఉపాధ్యక్షుడు ఏకశిరీ నరసింహారావు అన్నారు. గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ నుండి విశిష్ట సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ఇనకొల్లు పోలీసు రావుకి కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ యూనిట్ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ నారాయణ బట్టుకి, బాపట్ల జిల్లా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డును కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ సభ్యుల సమిష్ట కృషి వలన సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ ప్రతినిధులు పేరలి ధనంజయరావ్, మల్లికార్జున్ రెడ్డి, సురేంద్రబాబు, కాశిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ 6వ మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర -సంతమాగులూరు : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అద్దంకి నియోజకవర్గ 6వ మహాసభ జయప్రదం చేయాలని సంతమాగులూరు మండల సమితి కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా పిలుపు నిచ్చారు. ఆదివారం పుట్టావారిపాలెంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.ఎల్.డి.ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రశేఖర్, నేతలతో కలిసి మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 2న ఉదయం 10గంటలకు పుట్టావారిపాలెం (అద్దరోడ్డు)లో అద్దంకి నియోజకవర్గ మహాసభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.కోటేశ్వరరావు, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ హాజరవుతారని చెప్పారు. ఈ మహాసభలకు అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ అద్దంకి మండల కార్యదర్శి గర్నెపూడి ప్రసాద్,సంతమాగులూరు మండల సహాయ కార్యదర్శి మేకల రమణయ్య,పుట్టావారిపాలెం గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మాదాల యల్లమందయ్య, సీనియర్ నేత గోదాల వీరయ్య పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - చీరాల టౌన్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చీరాల ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆదివారం పలు చోట్ల స్పెషల్ డ్రైవులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ పెట్టుకోవాలని, వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ద్విచక్రవాహనదారులు ప్రమాదాలు జరగకుండా ఉండటానికి విధిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. కారు ఇతర వాహనాలు నడిపేవారు తప్పకుండా సీట్ బెల్టు పెట్టుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించని యెడల వాహనదారులకు జరిమానాలు విధిస్తామన్నారు.మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ బాపట్ల పట్టణ శాఖ ఎంపిక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల జిల్లాలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ బాపట్ల పట్టణ శాఖను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన ఎన్నికలో నూతన శాఖ కన్వీనర్‌గా గాలి ముక్తేశ్వరరావు, బాపట్ల టౌన్ మున్సిపాల్ ఎలిమెంటరీ స్కూల్ కో-కన్వీనర్లుగా షేక్ మహమ్మద్ రఫీ, రామకృష్ణాపురం మున్సిపల్ ఎమిలిమెంటరీ స్కూల్ షేక్ ఫజులుద్దీన్, ప్యాడిసన్ పేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ వారిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలని, పట్టణ ప్రాంతంలో జనావాసాలు, కాలనీలు పెరిగిన దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీల్లో నూతన పాఠశాలలో ప్రారంభించాలని ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం చేశామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో అర్బన్ ఎంఈఓ పోస్టును మంజూరు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో అప్‌గ్రేడైన ఉన్నత పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ గుగ్గిలం ఉదయ శంకర్ మాట్లాడుతూ ఎస్టీయూ 78 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు మంచి సర్వీస్ అందిస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందిందని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పీవీ నాగరాజు మాట్లాడుతూ ఎస్టీయూ చేస్తున్న సేవలకు ఉపాధ్యాయులు ఆకర్షితులవటం, సభ్యులుగా చేరటం సంఘ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నూర్ భాషా సుభాని మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవలో ఎస్టీయూ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బొంత వెంకటేశ్వర్లు, గవిని శ్రీనివాసరావు, జిల్లా ఆదనపు ప్రధాన కార్యదర్శి ఎన్ బి.సుభాని, బాపట్ల ఎస్టీయూ అధ్యక్షులు నారాయణమూర్తి, బాపట్ల ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి పీలా శివాంజనేయులు, ఎస్టీయూనగరం మండల అధ్యక్షులు టి.శివయ్య,సిహెచ్ శ్రీనివాసరావు,ఏ వి నారాయణ,బాలకృష్ణ,యాదం కోటేశ్వరరావు ,కే.బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు అఖండ ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కర్లపాలెం : అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ కోరారు.మండలంలోని యాజలి పంచాయతీ మామిడాలవారిపాలెంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించి గృహం దగ్ధం అవ్వడంతో ఇంటి యజమాని మామిడాల ఏడుకొండలకు ఆదివారం బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల సతీష్, ఉమ్మారెడ్డి రామారావు, మాదసాని బాలాజీ, జి.ఆంజనేయులు, మామిడాల హనుమంతరావు, నాగేశ్వరరావు, కామేశ్వరరావు, పల్లప్రోలు ఆంజ నేయులు, అఖండ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయలతో విజ్ఞానం

విశాలాంధ్ర -సంతమాగులూరు : జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు చక్కటి వేదికగా నిలుస్తాన్నాయని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రం సంతమాగులూరులో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.చుట్టుపక్కల నుంచి 22మంది బాలబాలికలు పాల్గొన్నారు. వారికి లైబ్రరీలో ఉన్న కథలు, మహనీయులు జీవిత చరిత్ర పుస్తకాలను పరిచయం చేశారు. సామాజిక,ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారిచేత పుస్తక పఠనం చేయించారు.

విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర -సంతమాగులూరు : దాతల దాతృత్వంతో పాతమాగులూరు పరిధిలోని ఎంపీపీ (హెచ్ఈ,ఏ) స్కూల్ లోని విద్యార్థులకు విద్యా ఉపకరణాలను పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫీషియల్స్ అసోసియేషన్ (ఏవీఓపీఏ) నరసరావుపేట వారి సౌజన్యంతో రాత పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు, పెన్నులు మండల ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద, ఎంఈవో వేమవరపు కోటేశ్వరరావు, గ్రామసర్పంచ్ జిర్రా విజయబాబు చేతులు మీదుగా విద్యార్థు లకు అందజేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువులకు తోడ్పాటు అందిస్తున్న దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిఒక్కరు తమకు ఉన్నంతలో విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏవీఓపీఏ సంఘం ప్రెసిడెంట్ కొత్తూరి శ్రీనివా సరావు, కోశాధికారి కొత్తమాసు వెంకట పృయ్య, సభ్యులు గద్దల రవిరాజ్,ఎస్ఎంసీ ఛైర్మన్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని గణపవరం గ్రామంలో గూడూరు వెంకటరామయ్య, కొమ్మినేని రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం గూడూరు ఉమామహేశ్వరరావు సహకారంతో హైదరాబాద్ కేర్ విజన్ ఐ హాస్పటల్ వైద్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు కొండవీటి వెంకటేష్, ఉషారాణులు పాల్గొని 200 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ప్రెసిడెంట్ గొట్టిముక్కల రఘు, కొమ్మినేని ఉమామహేశ్వరరావు, తిమ్మరాజు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ చింతరేవు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త నాయుడు సోములు ఈ నెల 20న అనారోగ్యంతో మృతి చెందారు .విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మృతుడు నాయుడు సోములు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బొమ్మిడి రామకృష్ణ భరోసా ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, శివాంజనేయులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

చిట్యాల వెంకటేశ్వర్రెడ్డి కుమార్తెకు ఆశీర్వాదం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని యడవల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు చిట్యాల వెంకటేశ్వర్రెడ్డి కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో ఆదివారం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దర్శిశాసనసభ్యులు డా. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో చిన్నగుడిపాడు సర్పంచ్ వల్లభనేని పవన్ చౌదరిని, వాళ్ల బంధువులను అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగా వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటుందని వారికి భరోసా యిచ్చారు. ప్రకాశం జిల్లా వైయస్. ఆర్.కాంగ్రెస్ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డా.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ దోర్నాల మండల గంట వెంకట రమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, వైసిపి నాయకులు, చిట్యాల ఎగిరెడ్డి, దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ ఎల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో ఆదివారం జరిగినలో సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన దిశా నిర్దేశం కార్యక్రమం జరిగింది. మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, సహచర శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సుపరిపాలనలో తొలి అడుగు పుస్తకాన్ని ఆయన తిలకించారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రభుత్వ ప్రగతిని గుర్తు చేసుకున్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో వేగేశన,సలగల

విశాలాంధ్ర - బాపట్ల : మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ,సభలో టీడీపీ ఎంపీలు,ఎమ్మెల్యేలు,పార్లమెంటు పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ పరిశీలకులు పాల్గొన్నారు.

మంచినీటి కష్టాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మున్సిపాలిటీ బందెల దొడ్డి సచివాలయ పరిధి కొప్పు వారి వీధిలో ప్రజలు నీటి కష్టాలతో అల్లాడుతున్నారు. ఇక్కడ ఉన్న బోరు చెడిపోవడంతో గత వారం రోజులు నుంచి నీరు రాక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు వెళ్లి అధికారులకు తెలియపరిచిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప పట్టించుకోవడంలేదని వారానికి రెండు డ్రమ్ములు నీళ్లు ఇచ్చి సరి పెట్టుకోమంటే మేము ఏ విధంగా సరిపెట్టుకోవాలి ఇప్పటికైనా అధికారులు స్పందించి రోజు మార్చి రోజు టాంకర్ ద్వారా అయినా నీటిని సరఫరా చేయాలి లేనియెడల చెడిపోయిన బోరుని మరమ్మతు చేసి మా ప్రాంతంలో నీటి కష్టాల నుంచి మమ్మల్ని రక్షించాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.

పాఠశాలకు పూర్వపు విద్యార్థులు కుర్చీల వితరణ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1978-1979 సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులు 15 కుర్చీలు వితరణ చేశారు. ఆదివారం పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు మెడబలిమి రామస్వామి కి కుర్చీలను అప్పగించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి సాయం అందించడం అభినందనీయమని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీక్షితులు, కే వెంకటేశ్వర రెడ్డి, జగదాబి మాల్యాద్రి, సయ్యద్ మౌలాలి, ఎస్.కె గౌస్ బాషా (నబిషు) టిడిపి నాయకుడు. రాచూరి బాల నరసింహులు, రాగిపాటి ఆంజనేయులు,బి బాలకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, ఎస్.కె సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొనసాని రాము అన్నారు. ప్రజ్ఞం - కోనఫలం యూత్ ఆధ్వర్యంలో సేనాని - అనగాని క్రీడా సంబరంలో భాగంగా ప్రజ్ఞం గ్రామంలో గత నెల 15న నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన విజేతలకు ఆదివారం మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు హాజరై నగదు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వలన నిరాదరణకు గురైనా గ్రామ స్థాయి క్రీడాకారులు బయటికి వస్తారని చెప్పారు. క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో క్రీడల్లో పాల్గొని, గెలుపోటములతో నిమిత్తం లేకుండా ప్రతిభను చాటాలన్నారు. అనంతరం ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి స్థానంలో కొలసాని రాము ఫోర్స్ ప్రజ్ఞం, కోనఫలం టీం విజేతలుగా నిలవగా వారికి రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము తన సొంతంగా రూ.75 వేలు నగదును ప్రైజ్ మనీగా అందజేశారు. రెండవ స్థానంలో పవర్ హౌస్ పెసర్లంక టీం విజేతలుగా నిలవగా వారికి చెక్కా శ్రీనివాసరావు, (సీఎస్ఆర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎండీ) తన సొంతంగా రూ.50 వేలు నగదును ప్రైజ్ మనీగా అందజేశారు. మూడవ స్థానంలో ప్రజ్ఞం శ్రీను ఫ్రెండ్స్ సర్కిల్ రేపల్లె టీం విజేతలుగా నిలవగా వారికి చెక్కా శ్రీనివాసరావు తన సొంతంగా రూ.రూ.30 వేలు నగదును ప్రైజ్ మనీగా అందజేశారు.నాలుగో స్థానంలో కొత్తపాలెం టీం విజేతలుగా నిలవగా వారికి పుప్పాల శివ గోపి తన సొంతంగా రూ. 15 వేలు నగదును ప్రైజ్ మనీగా అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కూనపురెడ్డి జగదీష్, సురేష్, జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.

నారాయణమ్మకు అన్నా నివాళి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారి కట్ల జంక్షన్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాట్రగుంట పంచాయితీలోని వెంగళపల్లి గ్రామానికి చెందిన మోరా నారాయణమ్మ మృతదేహం వద్ద గిద్దలూరు మాజీఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాంబాబు తో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు కళారత్న పురస్కారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంత నూతలపాడు మండలంకామేపల్లివారి పాలెం గ్రామానికి చెందిన ఇస్తర్ల శ్రీనివాసరావుకు కళారత్న పురస్కారం లభించింది. శ్రీనివాసరావు నాటక రంగంలో అనేక పాత్రలు పోషించినందు కుగాను ఆదివారం ఒంగోలులో జరిగిన ఓ కార్యక్రమంలో స్టెప్ సీఈఓ సూర్యనారాయణ, ఎంవీఆర్ కల్చరల్ అకాడమీ సెక్రటరీ బుచ్చేశ్వరరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారాన్ని అందుకున్న శ్రీనివాసరావుకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ,సంయుక్తంగా గిరిజనుల కోసం ఆదివారం మండలంలోని చింతల గిరిజన గూడెంలో ప్రత్యేక కంటి పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్ మరియు చింతల ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాలు ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంకు చింతల మరియు పరిసర గ్రామాల వారు విశేషంగా వినియోగించు కోవడం జరిగింది. శిబిరంలో 110 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్‌కు 32 మందికీ ఆపరేషన్ అవసరమని వారు తెలిపారు. వారిని జూలై 2 బుధవారం ఆపరేషన్ కు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంకు శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది హాజరవ్వటం జరిగింది.

ప్రతి గ్రామానికి నీరందిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : మండలంలోని నంబూరు గ్రామ అంబేద్కర్ నగర్ ప్రాంతంలో రూ.50 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో వాటర్ ట్యాంక్‌కు ఆదివారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాన రహదారులు, డ్రైనేజీలు, మంచినీటి వసతి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం టీడీపీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో గోలి చైతన్యకు రూ45 వేల చెక్కును, మాదాల నవదీప్‌కు రూ.65,800 విలువైన చెక్కును, రామినేని ప్రేమలత రూ.42,292 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మొత్తం ముగ్గురికి రూ.1,53,092ల విలువైన చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, రైతు నాయకులు గాదె పిచ్చిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్, గుడిమెట్ల మరియదాస్, కొడవలి ఆనంద్, మొద్దుకూరి రమేష్ బాబు, కంచర్ల ఐఠి, షేక్ బాజీ వలి, కంచర్ల బుల్లబ్బాయి, బొర్రా శ్రీకాంత్, వెలగపూడి బ్రహ్మం, షేక్ బాజీ(నేపాల్), కొప్పాక ఓంకార్ పాల్గొన్నారు.

బీవీకి అంబటి పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హాస్పటల్లో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన జనసేన పార్టీ కార్యకర్త బత్తుల వెంకటేశ్వరావు(బీవీ రావు)ను ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతి రావు ఇతర నాయ కులు, కార్యకర్తలు తాడేపల్లి సలాం సెంటర్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. బీవీ రావు ఆరోగ్య పరిస్థితిని అంబటి తిరుపతిరావు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బీవీ రావును కలిసిన వారిలో ఎంటీఎంసీ కార్యదర్శి మేకా నాని, తాడేపల్లి పట్టణ 19 అధ్యక్షులు కాశిమాల దినేష్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు, కార్యదర్శి కిలాని శ్రీను, పందుపాల్గొన్నారు.

నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దటమే లక్ష్యం

విశాలాంధ్ర -ఒంగోలు : నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నా చెడు నడత కలిగిన వ్యక్తులు/పాత నేరస్థులు, షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్ అధికారులు షీటర్ల యొక్క జీవనాధారం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి మీద షీట్ ఉన్నప్పుడు దాని ప్రభావం తనపై, కుటుంబంపై కూడా ఉంటుందని, ఈ చెడునడత కలిగిన ఇమేజ్ నుండి బయటపడాలని, సత్ప్రవర్తన ఒక్కటే మార్గమని, అందరితో కలిసిపోయి మంచిగా జీవనం సాగించాలన్నారు. షీటర్లు వ్యవహార శైలి మార్చుకోకపోయినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించినారు.

జేవీవీ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆగస్టు 9,10 తేదీల్లో జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా 18వ మహాసభలు గిద్దలూరులో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పి.స్వరూపారెడ్డి తెలిపారు. ఆదివారం గిద్దలూరులోని స్ప్రింగ్ బోర్డ్ హైస్కూల్లో జెవివి జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. మూఢనమ్మకాలు నిరోధించేందుకు, ప్రజలలో సైన్సు, శాస్త్రీయ దృక్పథాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న జెవివి జిల్లా మహాసభల విజయవంతం గావించుటకు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యావంతులు తగు సహాయ, సహకారాలు అందించాలనీ స్వరూప రెడ్డి కోరారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ యుద్ధాలు వద్దనీ, ప్రపంచ శాంతి కోసం,పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, మానవ విలువలు, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింప చేసేందుకు జెవివి కృషి చేస్తున్నదని అన్నారు. తెలుగు ప్రజలు హేతుబద్ధంగా ఆలోచించాలనీ, మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించాలని గత 38 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక అవిరళ కృషి జరుపుతున్నదని, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అనేక మంది సైంటిస్టులు ,వైద్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, మధ్యతరగతి మేధావులు, వృత్తి నిపుణులు దాదాపు 30 వేలకు పైగా సభ్యులున్న అతి పెద్ద సైన్స్ ప్రచార సంస్థ 'జనవిజ్ఞాన వేదిక' అని జయప్రకాష్ అన్నారు. ఈ మహాసభలలో జిల్లా సైన్స్ ఉద్యమాన్ని, నిర్మాణాన్ని సమీక్షించుకుని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందనీ జయప్రకాష్ తెలిపారు. జెవివి ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్,యు.వెంకట్రావులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో తార్కిక ఆలోచన రేకెత్తించేందుకు, పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు అవగాహన తరగతులు,చెకుముకి సైన్స్ సంబరాలు, సమ్మర్ క్యాంపులు, చెకుముకి సైన్స్ మాసపత్రిక ద్వారా గత నాలుగు దశాబ్దాలుగా జనవిజ్ఞాన వేదిక నిర్మాణాత్మక కృషి చేస్తోందని అన్నారు. అనంతరం ఈ సమావేశంలో జెవివి జిల్లా మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెడ్.రమణయ్య, ఏ. విశ్వరూపం, ఎస్.ఎం.డి రఫీ,జి.శ్రీనివాసరెడ్డి, జె.శేఖర్, డి.బాలు నాయక్, గిద్దలూరు డివిజన్ మండలాల నాయకులు ఎ.మల్లికార్జున రావు,యం.తిరుపతిరెడ్డి, ఎ. అల్లూరయ్య, వి.శ్రీనివాసులు,గోపాల్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డి జన్మదిన వేడుక

విశాలాంధ్ర-పామూరు రూరల్ : టీడీపీ నియోజకవర్గ నాయకులు ఎర్రమరెడ్డి నర్సారెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక టిడిపి మండల కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నర్సారెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నర్సింహారావు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబయ్య, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, నీరుకట్టు నాయబ్ రసూల్, నొస్సం నాగేంద్రచారి, పిడుగు శ్రీనివాసులు, వాయునేని రాఘవ, తోటా రవి, బిజెపి రమణయ్య, పాలపర్తి వెంకటేశ్వర్లు, ముబీన మౌలాలి, పిడుగు శ్రీనివాసులు, పులి నాయబ, ఫిష్ రహమతుల్లా, మద్ది శెట్టి రమాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పిల్లలకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ముత్యాల రెడ్డి నగర్ 5వ లైనులో ఉన్న క్రైస్ట్ ఆర్ఫన్ సెంటర్ మినిస్ట్రీస్ (సీఓసీఎం) డైరెక్టర్ మెరుగుమోలు స్టీఫెన్ సుందర్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఉచిత నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ఆది వారం చేపట్టారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ పి.మునిరాజు స్టీఫెన్ సుందర్‌తో కలిసి పేద పిల్లలకు బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మునిరాజు మాట్లాడుతూ సీఓసీఎం డైరెక్టర్ మెరుగుమోలు స్టీఫెన్ సుందర్ కల్పించిన ఈ సదావకాశాన్ని సద్వి నియోగం చేసుకుని బాగా చదువు కుని ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని డాక్టర్ మునిరాజు పిల్లలకు తెలియజేశారు. మరో ముఖ్య అతిథి ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లీగల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధాకర్ బాబు మాట్లా డుతూ పిల్లలు బాగా చదువుకుని అభివృద్ధి పథంలో పయనించాల న్నారు.సీఓసీఎం సంస్థ కోశాధికారి కురగంటి సువర్ణ కుమారి, సెక్రటరీ బొద్దు బ్లాండినమ్మ, సంస్థ సభ్యులు రమావత్ హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకులపై దాడి ఘటనకు జులై 12న సదస్సు

విశాలాంధ్ర -ఒంగోలు : మూడు నెలల క్రితం తెనాలిలో నడిరోడ్డుపై రెడ్ బుక్ రాజ్యాంగం అమల్లో భాగంగా దళిత యువకులపై కూటమి ప్రభుత్వ ఖాకి హింసకు వ్యతిరేకంగా జులై 12వ తేదీన ఒంగోలులో సదస్సు నిర్వహిస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆదివారం తెలిపారు. స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రం మాట్లాడుతూ తెనాలి నడిరోడ్డులో దళిత ముస్లిం యువకులపై తాలిబాన్ తరహా పోలీస్ పోలీస్ థర్డ్ డిగ్రీ వీడియో వైరల్ అయిన బాధ్యులైన సిఐలు రాముల నాయక్ రమేష్ బాబులపై ఎస్సీ ఎస్టీ కేసు కట్టలేదు అన్నారు. అలాగే ఈ దాడిని చేయించిన గుంటూరు ఎస్పీని సస్పెండ్ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వ ఖాకి హింసపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నా కూటమి ప్రభుత్వం పోలీస్ హింసకు గొడుగు పడుతుందన్నారు. 2020 సంవత్సరంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబర్ 38 / 20 ఎస్సీ ఎస్టీ కేసులో దాసరి మాల్యాద్రి అనే దళితుడిని డబ్బులు విషయమై అవమానించి వేధించిన ఘటనలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ నరహరి మరియు ఎస్సీ వర్గానికే చెందిన మర్రి లక్ష్మణ్ అనే తాలూకా సిఐ లను కరోనా సమయంలో కూడా అరెస్టు చేశారన్నారు. ఒంగోలు వన్ టౌన్ లో నమోదైన క్రైమ్ నెంబర్ 32 / 21 కేసులో కట్ల వినయ్ కుమార్ అనే దళిత యువకుడిని కొట్టిన కేసులో అప్పుడు ఎస్ఐ సమందర్ వలి పై కేసు నమోదు చేసి ప్రభుత్వం విచారణ జరిపిందన్నారు. రేణంగివరం పోలీస్ స్టేషన్లో నమోదైన 4 /2016 ఎస్సీ ఎస్టీ కేసులో గోళ్ళమూడి తిరుపాల్ అనే దళితుడిని పోలీస్ స్టేషన్లో కొట్టిన కేసులో రేణింగివరం ఎస్ఐ బలగాని జగన్ మోహన్ రావు మరియు కాసా కిరణ్ కుమార్ అనే కానిస్టేబుల్ లకు ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది అన్నారు. ఎస్సీ ఎస్టీలను పోలీసులు కొట్టిన తిట్టిన అవమానించిన ఎస్సీ ఎస్టీ ఆక్ట్ ప్రకారం శిక్షలు పడతాయి అన్నారు. పోలీసులకు కొట్టే అధికారం ఉంటే కోర్టులు శిక్షలు ఎందుకు వేస్తున్నారు. అదే పోలీస్ స్టేషన్ లో కేసులు ఎందుకు నమోదు చేస్తున్నారన్నారు. పోలీసులు కొడితే తప్పేమిటన్న హోం శాఖ మంత్రి అనిత హోం మంత్రిగా తనకున్న విశేష అధికారాలతో కోర్టులు పోలీసులకు వేసిన శిక్షలను రద్దు చేయించగలరా అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ రాష్ట్ర డిజిపి పంపించిన నోటీస్ ఈనెల 22వ తేదీన అందిన తమకు గడువు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు. హైకోర్టులో కూడా ఓటమి ప్రభుత్వ పోలీస్ బాధితుడైన జాన్ విక్టర్ తండ్రి హైకోర్టులో వేసిన పిటిషన్ విచారణ దశలో ఉన్నారు ఈ నేపథ్యంలో జులై 12న ఒంగోలు అంబేద్కర్ భవన్లో కూటమి ప్రభుత్వ రాజ్యాంగ పాలనకు వ్యతిరేకంగా తెనాలి దళిత యువకులపై పోలీస్ అమానుష చట్ట వ్యతిరేక దాడిని నిరసిస్తూ సదస్సు నిర్వహిస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నేల నాగేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి ఇతర సంఘాల నాయకులు కసుకుర్తి ఆమెన్ రాజ్, ధర్నెపూడి యోహాన్, ఎర్ర మోతు నారాయణ, అక్కయ్య పాల్గొన్నారు.

వాడ రేవుకు పర్యాటకుల తాకిడి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఆదివారం సెలవు కావడంతో వాడరేవు,రామాపురం సముద్ర తీరాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువయ్యింది. మండలంలోని ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది 15 మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రోన్లను ఉపయోగించి పర్యవేక్షణ జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల భద్రత కోసం మైకు ద్వారా జాగ్రత్తలు చెప్పారు. సముద్రంలో మునిగేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు తెలిపారు. ప్రస్తుతం సముద్రం వడి ఎక్కువగా ఉన్నందున పర్యాటకులు ఎక్కువ లోతులకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తెలిపారు.నిర్ణీత లోతు కన్నా ఎక్కువగా వెడుతున్న పర్యాటకులను హెచ్చరించి లోతు తక్కువగా ఉన్న ప్రాంతాలలో స్నానాలు చేసేలా చర్యలు

తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ.చంద్ర శేఖర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విస్తరించడం అభినందనీయమని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.పట్టణం కొత్త బస్టాండ్ వద్ద ఎకో హౌస్ కాంప్లెక్స్‌లో మానవతా స్వచ్ఛంద సంస్థ వారిచే యోగా నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన యోగా గురువులకు ఏర్పాటు చేసిన సన్మాన సభా నిర్వహించారు. అమెరికాలోని క్యాలిఫోర్నియా ప్రాంతానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జంధ్యాల రవి,బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తంలతో కలిసి ముఖ్య అతిథిగా తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ గుండె సంబంధ వైద్య నిపుణులు డాక్టర్ జంధ్యాల రవి గుండె జబ్బులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ ఏర్పడిన అనతి కాలంలోనే బాపట్లలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా నిస్వార్థంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. వయస్సులో పెద్దవారు, ప్రముఖులు విశ్రాంత ఉద్యోగులు అందరూ కలిసి సేవాదృక్పథంతో డాక్టర్ శరత్ బోస్ సారధ్యంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. యోగా శిక్షణలోనూ,యోగాంధ్ర ర్యాలీలలోనూ బాపట్ల ప్రాంతానికి చెందిన ప్రముఖ యోగ గురువులు అల్లాడి రవి కుమార్, ధూళిపాళ్ల శైలజలు అద్భుతమైన పాత్ర పోషించి అనేక మందిని యోగా శిక్షకులుగా తయారు చేయటం శుభ సూచకం అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రముఖులలో ఒకరైన వంకాయలపాటి హరిబాబు సలహాల మేరకు ఆస్ట్రేలియాలో ఉంటున్న ముత్తవరపు హిమబిందు పంపించిన యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పేదరికంలో ఉంటూ ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం మెరిట్‌లో చదువుతున్న సజ్జా నందు భవానీ అనే విద్యార్థిని తండ్రికి జిల్లా

విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం చేతుల మీదుగా అందజేశారు. తాండ్ర సాంబశివరావును జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శరత్ బోస్,వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు హరి ప్రసాద్,కార్యదర్శి గుర్రజాల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సూరిబాబు,కోశాధికారి కేశవులు, శాంతారాం, సత్యనారాయణ,విజయ్ కుమార్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణారావు, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, డి.వెంకటేశ్వర్లు, రుక్మధరరావు, రాంప్రసాద్ రెడ్డి, వెంకట కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేమూరు రైల్వే స్టేషన్‌లో...

వసతులు కరువు

- ప్లాట్‌ఫామ్‌పై ఎండకు వానకు ప్రజలు ఇబ్బంది పడాల్సిందే
- పట్టించుకోని రైల్వే అధికారులు

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గ కేంద్రం వేమూరు రైల్వే స్టేషన్‌లో వసతులు లేక రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా రెండు ప్లాట్ ఫామ్‌లు నిర్మించారు. కానీ అక్కడ నిలుచునేందుకు ప్రయాణికులకు సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేయలేదు. ఒకటి,రెండు ప్లాట్ ఫామ్‌లపై ప్రయాణికుల కోసం షెడ్డులు నిర్మించాల్సి ఉండగా అది కూడా నిర్మించలేక పోయారు. దీంతో ప్రయాణికులు రైలు కోసం వేచి ఉండాలంటే వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ ఉండాల్సిన పరిస్థితి. రైలు దిగే సమయానికి వర్షం వస్తే ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. అనేక మార్లు రైల్వే అధికారులకు ప్లాట్ ఫామ్‌లపై రేకుల షెడ్డు నిర్మించాలని వినతులు అందించిన పట్టించుకోవడం లేదని ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ అవసరం లేని ప్రహరీ గోడ నిర్మాణం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ గోడ నిర్మాణం పేరుతో గత కొన్ని నెలలుగా రైలును రెండో నెంబర్ ప్లాట్‌ఫాంపై నిలుపుదల చేస్తున్నారని, దీంతో ప్రయాణికులు రైలు దిగి బయటకు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటన అనేకం ఉన్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా రైల్వే ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణం ప్లాట్‌ఫాంలపై నీడ కోసం షెడ్డులు నిర్మించాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా రైలు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్‌పై నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు టీడీపీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో సుపరిపాలన, తొలి అడుగు, గడపగడపకు తెలుగుదేశం బ్రోచర్స్ విడుదల, మైటీడీపీ యాప్ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశం, నూతన కమిటీల ఎన్నిక జరుగుతుందని 10 గంటలకు రేపల్లె మండలం,11గంటలకు, నగరం మండలం,12 గంటలకు రేపల్లె టౌన్ ఎన్నిక జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు నిజాంపట్నం మండలం,3 గంటలకు చెరుకుపల్లి మండల ఎన్నికలు జరుగుతుందని సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు కమిటీ సభ్యులు,బూత్,యూనిట్,క్లస్టర్ ఇంచార్జిలు, ఐ టీడీపీ సభ్యులు,టీడీపీ సర్పంచులు,ఎంపీటీసీలు, కౌన్సిలర్స్,నీటి సంఘాలు, పిఏసిఎస్, దేవాలయ కమిటీ అధ్యక్షులు, ఏఎంసీలు, టీడీపడైరెక్టర్లు ,జెడ్పిటిసి, ఎంపీపీలు, పార్టీ సీనియర్ నాయకులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు పంగులూరులో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని పంగులూరు గ్రామంలోని మార్కెట్ యార్డులో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి గొట్టిపాటి పార్థసారథి, అద్దంకి ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్నారని వీరితో పాటు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొంటారని పంగులూరు మండల తహసీల్దార్ పోపూరి సింగారావు తెలియజేశారు.పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి పంగులూరు మార్కెట్ యార్డులో అవసరమైన సౌకర్యాలను ఆదివారం పరిశీలించి కొనుగోలు కేంద్రాన్ని అన్ని విధాల సిద్ధం చేశామన్నారు. మార్కెట్ యార్డులో సౌకర్యాలను పరిశీలించిన వారిలో తహసీల్దారుతో పాటు మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 30 సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు తెలిపారు. ఏజెండాలో పది అంశాలు పొందుపరచడం జరిగిందని ఆయన వివరించారు. మునిసిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు, హాజరుకావలసిందిగా కమిషనర్ కోరారు.